DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 15-04-2026

## రామగుండం ఎమ్మెల్యే పై బి.ఆర్.ఎస్ ఫిర్యాదు..

- ఓటు వేసిన ప్రజలను నరకడమా..?
- ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నరకడమా..?
- ప్రజా పాలనా.. ప్రజల పాలిట శాపమా.. ప్రశ్నించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి.



7



# హైకోర్టు పేరిట హైడ్రాకు ఫేక్ నోటీసులు

2

- ఆ నోటీస్లు పూర్తిగా ఫేక్ అని కొట్టిపడేసిన హైడ్రా
- హైడ్రా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- చీఫ్ జస్టిస్ బెంచ్ పేరుతో తప్పుడు పోస్టులు
- సోషల్ మీడియాను తప్పుదారి పట్టించే ప్రచారం
- సైబర్ క్రైమ్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేరుతో ఫేక్ సమన్లు**

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం మళ్లీ హద్దులు దాటింది. ఏకంగా హైకోర్టు పేరిట ఫేక్ నోటీసులు సృష్టించి ప్రచారం చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనను హైడ్రా తీవ్రంగా ఖండించింది. ఇటీవల ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా హైడ్రా చేపట్టిన ఆపరేషన్ నేపథ్యంలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు హైకోర్టుకు హాజరుకావాలంటూ సోషల్ మీడియాలో ఒక నోటీస్ వైరల్ అయింది.

హైదరాబాద్, ఏప్రిల్ 13,(డిడి9 వార్త)

## పారిశ్రామిక ప్రాంతం మణుగూరులో గ్యాస్ కష్టాలు..



8

- గ్యాస్ సిలిండర్ ల కోసం కార్మికుల నిరీక్షణ..
- గ్యాస్ కౌంటర్ ల వద్ద గంటల తరబడి కుటుంబ సభ్యుల పడిగాపులు..
- కనీస సౌకర్యాలు కల్పించని యాజమాన్యం..



## రిజర్వ్ బ్యాంక్ ఆలోచనలకు డా.బి.ఆర్. అంబేద్కర్ పునాది

- కరెన్సీ నోట్లపై ఆయన చిత్రాన్ని చూడలేకపోవడం విచారకరం
- అంబేద్కర్ కేవలం ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదు

9

## ఇప్పపూల సేకరణకు మోక్షం..!

- గ్రామాల్లో పర్యటించనున్న జి.సి.సి అధికారులు
- ప్రతి మండలంలో 2–3 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఆదివాసీలు సేకరించిన అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు చర్యలు
- ఏటూరునాగారం, నర్సంపేట, మహబూబాబాద్, భూపాలపల్లి సబ్ డివిజన్లు అప్రమత్తం
- వారం రోజుల్లో సమావేశాల నిర్వహణకు ఆదేశాలు



**ఏటూరునాగారం క్రైమ్ , ఏప్రిల్ 14 (డీడీ9 వార్త):**

2

అటవీ ప్రాంతాల్లో విస్తారంగా లభించే ఇప్పపూల (మహువా పూల) సేకరణకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఇప్పటివరకు నేలపాలవుతూ వృధా అవుతున్న ఈ అటవీ ఉత్పత్తులపై డీడీ9 వార్త ప్రసారం చేసిన కథనం ప్రభావంతో అధికారులు స్పందించారు.



# హైకోర్టు పేరిట హైడ్రాకు ఫేక్ నోటీసులు


## సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ గనాథ్ పేరుతో ఫేక్ సమన్లు

- ఆ నోటీస్లు పూర్తిగా ఫేక్ అని కొట్టిపడేసిన హైడ్రా
- హైడ్రా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- చీఫ్ జస్టిస్ బెంచ్ పేరుతో తప్పుడు పోస్టులు
- సోషల్ మీడియాను తప్పదారి పట్టించే ప్రచారం
- సైబర్ క్రైమ్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం మళ్లీ హద్దులు దాటింది. ఏకంగా హైకోర్టు పేరిట ఫేక్ నోటీసులు సృష్టించి ప్రచారం చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనను హైడ్రా తీవ్రంగా ఖండించింది. ఇటీవల ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా హైడ్రా చేపట్టిన ఆపరేషన్ నేపథ్యంలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు హైకోర్టుకు హాజరుకావాలంటూ సోషల్ మీడియాలో ఒక నోటీస్ వైరల్ అయింది.

హైదరాబాద్, ఏప్రిల్ 13,(డిడి9 వార్త)

అయితే, ఆ నోటీస్ పూర్తిగా ఫేక్ అని హైడ్రా స్పష్టం చేసింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ పేరుతో ఈ విధంగా తప్పుడు సమాచారం ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొంది. ఈ ఘటనపై హైడ్రా అధికారులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ తప్పుడు వార్తలు, ఫేక్ డాక్యుమెంట్లు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
District: Hyderabad P.S. Cyber Crimes PS, Hyderabad(Hyderabad) Year 2026
a) Occurrence of Offence: Day Monday
City/District HYDERABAD State Telangana
d) Nationality India
g) Occupation Police officer
City/District HYDERABAD State TELANGANA
a) Name Unknown
No Delay
IN THE COURT OF HONBLE ... CHIEF JUDICIAL MAGISTRATE AT HYDERABAD
The Station House Officer
Cyber Crime Police Station
Hyderabad
F.I.R. read over to the complainant / informant, admitted to be correctly recorded and a copy given to the complainant/informant, free of cost.
R.O.A.C
Signature / Thumb impression of the complainant / informant
Signature of Officer in charge, Police Station
Name GAVTA SANJEEV
15.Date and time of dispatch to the court:

# ఇప్పపూల సేకరణకు మోక్షం..!

**డీడీ9 వార్త కథనం ప్రభావం**

- ఒక్కొక్క కుటుంబం 25–50 కిలోల సేకరణ లక్ష్యం
- ఇంటికి రూ.50 వేల వరకు ఆదాయం అవకాశం



జి.సి.సి అధికారులు రంగంలోకి దిగుతూ, ఐటిడిఏ ఇన్ చార్జ్ పీవో మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పపూల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏటూరునాగారం, నర్సంపేట, మహబూబాబాద్, భూపాలపల్లి సబ్ డివిజన్లను అప్రమత్తం చేస్తూ, వారం రోజుల్లో సమావేశాలు నిర్వహించాలని జి.సి.సి మేనేజర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రతి మండలంలో రెండు నుండి మూడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గిరిజనులు సేకరించిన ఇప్పపూలను నేరుగా కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాల వారీగా డిపో కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గిరిజనులకు సేకరణ పద్ధతులపై మార్గదర్శకాలు అందించనున్నారు. జి.సి.సి సేల్స్ మెన్ లు మరియు మేనేజర్లు గ్రామాలను సందర్శించి, ఇళ్ల వద్దే ఎండబెట్టిన ఇప్పపూలను సేకరించి నాణ్యతను పరిశీలించనున్నారు. ఒక్కొక్క కుటుంబం 25 నుండి 50 కిలోల వరకు ఇప్పపూలను సేకరించే అవకాశం ఉండగా, దీని ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.50 వేల వరకు ఆదాయం పొందే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేలాది గిరిజన కుటుంబాలకు ఇది ముఖ్యమైన ఉపాధి వనరుగా మారనుంది. ప్రతి సబ్ డివిజన్ కేంద్రంలో సుమారు 180 టన్నుల వరకు ఇప్పపూల సేకరణ జరిగే అవకాశం ఉండగా, లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. ఖమ్మం, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాల్లో కూడా ఈ ప్రక్రియను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఈ అటవీ ఉత్పత్తుల సేకరణ మరియు మార్కెటింగ్ జరుగనున్నట్లు సమాచారం. ఇప్పపూలకు ఉన్న ఔషధ గుణాల కారణంగా టానిక్ లు, జీర్ణకోశ సంబంధిత ఔషధాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. దీంతో ఈ సేకరణ గిరిజనుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుంది.





# లక్ష్మీదేవి పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

- **నవ సమాజ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

లక్ష్మీదేవి పేటలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. అంబేద్కర్ యువజన సంఘము ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చల్ల రాజు మరియు స్థానిక సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు.

ఎస్సై చల్ల రాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి ప్రజాస్వామిక వాది న్యాయ కోవిదుడు ప్రపంచంలోనే అందరూ మెచ్చుకోదగిన వ్యక్తి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వార్డ్ మెంబర్ నుండి రాష్ట్రపతి దాకా ప్రజాస్వామ్యంలో ఎన్నికయే రీతిలో రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు.

భారతదేశంలో అన్ని మతాలకు కులాలకు వర్గాలకు సమానమైనటువంటి హక్కులను కల్పించిన గొప్ప చరిత్ర అంబేద్కర్ ది అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం ను ఇప్పుడున్న యువత పాటించాలని ఆయన గొప్పదనాన్ని తెలుసుకోవాలని అన్నారు.

వెంకటాపూర్ మండలంలో యువత ప్రజలు పెడదారిన పట్టకుండా మంచి మార్గంలో ఉండాలని ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని గుట్కా తంబాకు రకరకాల వ్యసనాలకు బానిసలు కావద్దని ఉన్నత చదువులు చదువుకొని మంచి విద్యావంతులుగా మంచి పౌరులుగా ఎదగాలని ఎస్సై కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సమావేశానికి వచ్చిన ప్రజల అందరితోని ప్రతిజ్ఞ చేయించారు.

స్థానిక సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సంఘానికి అన్నివేళలా కృషి చేస్తానని సీతక్క సహాయ సహకారాలు తీసుకొని వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణం చేస్తానని మీకు ప్రభుత్వ భూమిని కేటాయిస్తానని అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నేను సహకరం చేస్తానని వాగ్దానం చేశారు. గతంలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సీతక్క ఆర్థిక సహాయం చేసి విగ్రహాన్ని కొని ఇవ్వటం జరిగిందని అన్నారు. అంబేద్కర్ సంఘానికి అన్నివేళలా కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి కొత్తపల్లి ఆనందం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల కిరణ్ గంధం లక్ష్మణ్ మడిపల్లి పోశయ్య

నక్క సాంబయ్య పత్రి దశరథం గుండె యాదగిరి పాలకుర్తి సురేష్ బీరెల్లి తిరుపతి మనోజ్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం ఉప సర్పంచ్ కొండ తిరుపతి, వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి వెటర్నరీ అసిస్టెంట్ వేణు, ఎర్ర సుధాకర్, దుర్గం సూరయ్య, బండ నితిన్, కారుపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సై చల్ల రాజు, స్థానిక సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెండవ టాపర్‌గా నిలిచిన బండ వైష్ణవికి అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# దళితులను వంచించిన ప్రభుత్వాం

- **మహనీయుడు అంబేద్కర్ కి నివాళులర్పించే అర్హత లేదు**
- **అంబేద్కర్ జయంతి సాక్షిగా దళితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి**
- **తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళితులను వంచించి చేవెళ్ల డిక్లరేషన్ పేరిట, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని ఆశ చూపి దళిత వర్గాలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు జయంతి కార్యక్రమాలు పూర్తి అయి మూడవ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి దళితులకు ఇచ్చిన హామీలు గుర్తుకు రాకపోవడం శోచనీయం అని కోగిల మహేష్ అన్నారు.... అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా దళిత బంధు బాధితులతో కలసి అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... గత ప్రభుత్వంలో విడుదల చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయకుండా ,చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయకుండా మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వానికి అంబేద్కర్ గారు జ్ఞానోదయం కల్పించాలని ఈ జయంతి సందర్భంగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయని, దళిత బందు నిధులను విడుదల చేయని ఈ చేతగాని ప్రభుత్వానికి మహనీయుడు అంబేద్కర్ గారికి నివాళులు అర్పించే అర్హత లేదు..... అధికార దాహం తప్ప దళితుల పట్ల,దళితులకు ఇచ్చిన హామీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనీ తెలిపారు.... మంత్రి వర్గంలో నలుగురు దళిత మంత్రులున్న దళితులకు ఒరిగిందేమీ లేదని వారు మాత్రం కమిషన్లు దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ఆయన తెలిపారు... అంబేద్కర్ అభయ హస్తం అని దళితులను మోసం చేసి ఈరోజు తూతూ మంత్రంగా అంబేద్కర్ జయంతి చేస్తూ దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు.... త్వరలోనే చేవెళ్లలో దళిత సంఘాలతో సభ ఏర్పాటు చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామన్నారు.... ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్య, అశోక్,కనకం లింగమూర్తి ,రమేశ్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికురాలి మృతి

- **కుటుంబానికి ఆర్థిక సహాయం**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 14 డిడి 9 వార్త**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం దానమ్మ జోపిడి ప్రాంతానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పి.బాలమణి (50)ఆకస్మికంగా మరణించారు.ఆమె గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ కుటుంబానికి ఆధారంగా నిలిచారు.

బాలమణి మృతి పట్ల స్పందించిన తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులను కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరారు.

అనంతరం నాయకులు, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్మికులతో కలిసి పెద్ద షాపూర్ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, దాహనసంస్కారాల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాలమణి మృతదేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





# కాసిం దేవి పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు మండలం కాసిం దేవి పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాసిందేవిపేట గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆలోచనలతో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మేధావులు కావాలని అతన్ని ఆదర్శంగా తీసుకొని కులమత భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి. రాజు ఉపసర్పంచ్ ఎన్నిడ్ల సుదర్శన్.ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల రఘు వార్డ్ మెంబెర్ సలేందర్ రావు.జిల్లా యూత్ అధ్యక్షులు మమన్ యాదవ్. యూత్ ప్రెసిడెంట్ కార్తీక్.గ్రామ పెద్దలు బాలసాని మొండయ్య నర్సయ్య. రమేష్. కుమార్. విజయ్. ఐలమల్లు. వేణు రజినీకాంత్ సత్యం అంగన్వాడీ టీచర్లు సరస్వతి. సుజాత. శోభా.రజియా మరియు గ్రామ సిబ్బంది పాలొగొన్నారు.



# మేకగూడలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

- **అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం: సర్పంచ్ రమావత్ మారు రాజు నాయక్**
- **రాజ్యాంగ విధాతకు జేజేలు: డిప్యూటీ సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం**
- **రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి: వార్డు సభ్యుడు డి. సురేష్**
- **అక్షరం నేర్పిన మహాయోధుడు అంబేద్కర్: బుగ్గ రాములు**

**నందిగామ , ఏప్రిల్ 14: డిడి 9 వార్త ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మేకగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రమావత్ మారు రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత భారీగా పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారు రాజు నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వానికి ప్రతీక అని కొనియాడారు. “చదువు, సమీకరించు, పోరాడు” అనే మహోన్నత నినాదంతో అణగారిన వర్గాల్లో చైతన్యం నింపిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి, ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. “రాజ్యాంగం మంచిదైనా, దాన్ని అమలు చేసేవారి చేతుల్లోనే ఫలితం ఉంటుంది” అన్న అంబేద్కర్ సందేశాన్ని గుర్తు చేస్తూ పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. డిప్యూటీ సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం, వార్డు సభ్యుడు డి. సురేష్, మామిల్లపల్లి శ్రీశైలం, బుగ్గ రాములు తదితరులు అంబేద్కర్ సేవలను కొనియాడుతూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**డీ డీ 9 వార్త, ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 135.వ జయంతి సందర్భంగా మహానీయుడు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి. పూలమాల వేసి నివాళులర్పించిన. ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ. దళిత బహుజన శ్రామిక విముక్తి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి. దైద వెంకన్న. ములుగు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి. వావిలాల లక్ష్మణ్. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. అధికారం లేనటువంటి కులాలు అంతరించి పోతాయని. అధికారం కావాలంటే. అది కేవల మా వాడలో మా రాజ్యం ద్వారానే. సాధ్యమవుతుందని. కుల దామాషా ప్రకారం. మేము ఎంత మందిమో మాకు అంత వాటా కావాలని. నినదించినప్పుడే. సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. అది కేవలం సిపియుఎస్ఐ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి పి యు ఎస్ ఐ పార్టీ. సీనియర్. నాయకులు జంగిల్ రఘు. ములుగు జిల్లా సాధన సమితి. ముంజాల బిక్ష పతి. ప్రముఖ అంబేద్కర్ వాది. నూనె రాములు. గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి. గుండ మీది. వెంకటేశ్వర్లు.. తదితరులు పాల్గొన్నారు.



## సీతక్కపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

- **యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు: చింత క్రాంతి**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 14( డి డి 9 వార్త)**

బి.ఆర్.ఎస్ నాయకులు మంత్రి వర్యులు సీతక్క మీద తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి హెచ్చరించారు.

మంగళవారం, మండల కేంద్రంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ సూచనలతో ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ రెడ్కో చైర్మన్ ఏరువా అలియాస్ గుంటూరు సతీష్ రెడ్డి మంత్రి సీతక్కపై తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదన్నారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం బాధిత కుటుంబాలను అడ్డుపెట్టుకుని అసత్య ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్య చర్య అని విమర్శించారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా సీతక్కపై మోపడం తగదని, ఏవైనా ఆరోపణలు ఉంటే పక్కా ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. సీతక్కపై వ్యక్తిగత కక్ష్యతో లక్ష్యంగా చేసుకుని అపోహలు సృష్టించడం మానుకోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, మండల ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం**
- **ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**డి డి 9 వార్త ములుగు టౌన్**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వనలతో ఉత్సవాలను ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు చదువు సమీకరించు పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు అంబేద్కర్ ఆలోచనలు ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**ఏప్రిల్ 14 డిడి 9 వార్త దుమ్ముగూడెం**



దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా కొమరం దామోదర్ రావు అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా రాజ్యాంగాన్ని రూపొందించారని రాజకీయ ఆర్థిక రంగాల్లో కీలకపాత్ర పోషించగలుగుతున్నారంటే అంబేద్కర్ వేసిన బాట అని అన్నారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనుగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కుంజా శ్రీనివాస్ కారం పుల్లయ్య కనితి రాముడు సరియం కోటేశ్వరరావు సోడియం కామరాజు మరణం చంద్రయ్య హుస్సేన్ బెల్లపాటి రాజు దొడ్డ రాజేశ్వర్ నెల్లూరు వీర్రాజు తెల్ల వేణు సర్పంచ్ సరియం రాజమ్మ కురసం రవి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి..



**ఏప్రిల్ 14 డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు ఉదయం 9 గంటలకి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..

14/04/1891 వ సంవత్సరంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ జిల్లాలో మోవ్(Mhow) పట్టణంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఆర్థికవేతగా, ప్రొఫెసర్ గా, లాయర్ గా భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఎన్నో సేవలు అందించారు. అంబేద్కర్ గారు సమాజానికి తెలియజేసిన మంచి మెసేజ్ ఏమిటంటే నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనం కోసం జీవిస్తే జనం హృదయాల్లో నిలిచిపోతావు అని భారతీయులకు తెలియజేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని తెలియజేశారు. భారతదేశ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదు పౌరుల నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని భారతీయులకు తెలియజేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల రథసారథి గంప రాంబాబు అధికార ప్రతినిధి డర్ర దామోదర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, మూడుంబ శ్రీనివాస్, వి ఆర్ కె పురం సర్పంచ్

శ్రీమతి డి రమ్య , మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరి, యూత్ ప్రెసిడెంట్ నాని, యువ నాయకులు కిరణ్, ఉద్యమ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కొప్పుల మల్లయ్య, తోట ప్రశాంత్, కన్నా రెడ్డి, బొల్లే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..

- **అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరూ కలిసి రావాలని పిలుపు..**
- **అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...**

**మణుగూరు.ఏప్రిల్ 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. పినపాక నియోజక వర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన మంగళవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజలకు చాటిచెప్పారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ముఖ్య నేతలు,సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..

- **నిర్వహించిన దళిత సంఘాల నాయకులు ..**

**ఏప్రిల్ 14 డిడి9 వార్త వెంకటాపురం.**

ఈరోజు మరికాల పంచాయతీ రామకృష్ణాపురంలో మహనీయులు భారతరాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనుల వర్గాల ఆశాజ్యోతి భీమ్రావు అంబేద్కర్ 135వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతన వహించిన యాసం రాజు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ మన్యం సునీల్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పీడిత ప్రజల అభివృద్ధి కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయులు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని,ఆయన 135 వ జయంతి సందర్భంగా మరికాల గ్రామపంచాయతీలో నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని. అలాగే ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న భావితరాలకు ఆయన జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఈ భారత దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప మహనీయులు అంబేద్కర్ అలాగే మీకు ఆస్తిని ఇవ్వలేను కానీ ఓటనే ఆయుధాన్ని ఇస్తున్న దాన్ని అమ్ముకుంటారో కాపాడుకుంటారు మీ ఇష్టం ఆయన చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గమనించాలని ఓటును అమ్ముకునే మార్గంలో ఎల్లకుండా . ఓటు అనే ఆయుధాన్ని రాజ్యాధికారం వైపు తీసుకెళ్లే మార్గం చేయాలని అప్పుడే అంబేద్కర్ ఆశయాలను సాధించుకున్న వాళ్లమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాలసానిశ్రీను , జాడి ప్రశాంత్ , గ్రామపంచాయతీ సెక్రటరీ చిడెం నరేష్, మరికల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కురసంకన్నయ్య , ఉప సర్పంచ్ బాలసాని రాము, వార్డు మెంబర్ బోటనరసింహ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ, మాదిగ jac మండల అధ్యక్ష యాసం శ్రీను, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు కొడాలి సత్యంమాదిగ , చెన్నం గౌతమ్ మాదిగ , చెన్నం తిరుపతి,యాసం నరేష్,తిప్పనపల్లి వెంకటేష్ ,చెన్నం ఎల్లయ్య ,చెన్నంవిష్ణు తదితరులు పాల్గొన్నారు.







# దమ్మపేట మండలంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట:ఏప్రిల్14 (డిడి 9 వార్త)**

భారత రాజ్యాంగం బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారి బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలి రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు నేటి సమాజంలో వివక్షలకు తావు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో... పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి , సీఐ నాగరాజు రెడ్డి , ఎస్సై: సాయి కిషోర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి , అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన కిరణ్మయి

- **సిఐ దయాకర్ – ఎస్ఐ తాజుద్దీన్ చేతుల మీదుగా ఘన సన్మానం, రూ.5,000 నగదు బహుమతి**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 14( డి డి 9 వార్త)**

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో అగ్రస్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కిరణ్మయిని పసర పోలీస్ స్టేషన్ అధికారులు ఘనంగా సన్మానించారు. కిరణ్మయి, పసర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ సనప నాగేశ్వరరావు కుమార్తె కావడం విశేషం.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దయాకర్, సబ్ ఇన్స్పెక్టర్ తాజుద్దీన్‌లు ఆమెకు శాలువా కప్పి సత్కరించి, రూ.5,000 నగదు పారితోషికం అందజేశారు. కిరణ్మయి సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

వారు మాట్లాడుతూ, కిరణ్మయి విద్యలో మరింత రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకుని సమాజంలో గుర్తింపు పొందాలని సూచించారు.

కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చని, కిరణ్మయి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆమె విజయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

- **పలు విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి.**

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 15:**

ఈ రోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని జనగామ మరియు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ పార్టీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.

అలాగే రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ సారథ్యంలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ, మామిడి వీరేశం ఇరువురాల శివ, వెల్తూరి రజిత రాజయ్య, జక్కుల పద్మ ప్రవీణ్, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, మీస వికాస్, బండారి శ్యాం పటేల్, జనగామ సాగర్, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్ తదితరులు పాల్గొన్నారు..



## అగ్ని నివారణ పట్ల జాగ్రత్తలు వహించాలి

- **జిల్లా ఫైర్ ఆఫీసర్ నాగరాజు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ,,జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ. నాగరాజు మరియు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి

**డీడీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఎలక్ట్రికల్ మరియు ఫర్నిచర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సాంక్షన్ ఇవ్వగా ములుగు మున్సిపల్ కమిషనర్ రమేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ ములుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టవాడ తిరుపతి భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు నదునూరిరమేష్ అలవాల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరిగంటి అనిల్ మాదారపు రాజు ఎమ్మార్పీఎస్ టీజీ జిల్లా నాయకులు గడ్డం భద్రయ్య మాదిగ

ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు లాదెల అశోక్ మాదిగ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దేవదాస్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ను పరిశీలించి నారు

ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కి ముందు వర్క్ కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చినారు.



## పెద్దపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 15:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్సు స్టాండ్ ఆవరణలో నిర్వహించిన డా,, బీ.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,సహచర శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొని మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది...ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, జిల్లా అధికారులు మరియు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, అభిమానులు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# దళిత సంఘాల నాయకుల గొంతు పిసికిన ఎస్ఐ కే రమేష్

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 15:**

శాంతి యుతంగా కొనసాగుతున్న రిలే దీక్షల శిబిరాన్ని ఎత్తివేయాలని సీఐ ఇంద్రసేనారెడ్డి నేతృత్వంలో పోలీసులు బలవంతంగా శిబిరంలోని నాయకులను కార్యకర్తలను వ్యాన్లు ఎక్కించడంతో ఉద్రిక్తత నెలకొన్నది. అంతేకాక రాష్ట్ర నాయకులు మంద రవికుమార్ గొంతును ఎస్ ఐ. కే రమేష్ పిసికి బలవంతంగా వ్యాన్లో ఎక్కించాడు. ఇట్టి చర్యను నాయకులు తీవ్రంగా ఖండించారు. అనంతరం జిల్లా మంత్రి శ్రీధర్ బాబు కి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి, రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి కి రామగుండం కమిషనర్ కి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, రాసపల్లి రవికుమార్ మాదిగ, మైస రవీందర్, రెంటాల రాధా, కొండ్ర అరుణ, కాస్పేట రాజయ్య, కాస్పేట సదానందం, మాతాంగి కుమార్, అంబాల రాజూకుమార్, రామంచ సరోజన, పుల్లూరు కొమురయ్య, అంబాల అర్చన, మచ్చ సుజాత, ఆవునూరి గౌరీ, మైస సారమ్మ, రెంటాల సుజాత, శనిగరపు పౌల్,ఈర్ల రవి,మారుమూల కుమార్

కాంపల్లి శ్రీనివాస్ ఇంకా అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తోటి ఫోటోగ్రాఫర్ కొయ్యడ శ్రీనివాస్ కుటుంబానికి సంఘ సభ్యుల ఆర్థిక సహాయం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 15:**

గత నెల 23వ తేదీ రోజున గుండెపోటుతో మరణించిన గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు కొయ్యడ శ్రీనివాస్, కుటుంబానికి సంఘ సభ్యుల ద్వారా సేకరించి నటువంటి ₹31,600/రూపాయలను తన పిల్లల పేరుమీద కిసాన్ వికాస పత్రం ఫిక్స్డ్ బాండ్ చేసి ఇద్దరి పిల్లల పేరు మీద వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఈరోజు ₹62,000/ రూపాయల విలువగల బాండ్లను, 25 కేజీల బియ్యాన్ని ఎర్ర ఆంజనేయులు,₹2000/ రూపాయలు నిత్య అవసర వస్తువుల కోసం మహర్షి కలర్ ల్యాబ్ శ్రీనివాస్, తన భార్య, పిల్లలకు ఈరోజు ఇవ్వడం జరిగింది.ఇలా డబ్బులు ఫిక్స్డ్ చేయడం పట్ల కుటుంబ సభ్యులు సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, గుడెల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, రామగిరి శ్రీనివాస్, గౌడ రమేష్, ఎర్ర కళ్యాణ్, గడ్డం బ్రహ్మాచారి, రెడ్డిశ్యాంప్రసాద్ ,గడమల్ల రఘు, గడ్డం సామిల్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 14 డిడి 9 వార్త**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెక్నాంపూర్,పుప్పాలగూడ, మణికొండ శివపురి కాలనీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పలు రాజకీయ,కుల సంఘాల నాయకులు స్థానికులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు జితేందర్,కిరణ్,పురుషోత్తం, లక్ష్మీనారాయణ,తాజ్ భాయ్, తదితరనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు,న్యాయం, స్వేచ్ఛను కల్పించే గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫరూఖ్ నగర్‌లో కుంగ్ ఫు విద్యార్థుల బాబాసాహెబ్‌కు ఘన నివాళి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఏప్రిల్14):::**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఫరూఖ్ నగర్ పట్టణంలో కుంగ్ ఫు విద్యార్థులు సందడి చేశారు. కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో చిన్నారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవలం క్రీడల్లోనే కాకుండా సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని ఈ సందర్భంగా విద్యార్థులు చాటిచెప్పారు. స్థానిక కుంగ్ ఫు అకాడమీ నుంచి ఫరూఖ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. క్రమశిక్షణతో వరుస క్రమంలో నడుస్తూ, అంబేద్కర్ అమర్ రహే అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు మార్మోగాయి. చిన్నారులు దేశభక్తిని, మహనీయుల పట్ల గౌరవాన్ని ప్రదర్శించడం పట్ల స్థానిక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను అభినందించారు.



**మార్షల్ ఆర్ట్స్ ద్వారా క్రమశిక్షణ..**

ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.అంబేద్కర్ ఆశించిన సమానత్వం,క్రమశిక్షణ కలిగిన సమాజం ఏర్పడాలంటే అది యువతతోనే సాధ్యమని పేర్కొన్నారు. చిన్నారులకు కేవలం కుంగ్ ఫు విద్యనే కాకుండా, వారిలో దేశభక్తిని పెంపొందించడం, వారిని సన్మార్గంలో నడిపించడమే తమ అకాడమీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వమే మన మతం" – ప్రజలకు కడియం కావ్య పిలుపు

**జనగామ ఏప్రిల్ 14(డిడి 9వార్త ) బ్యూరో**

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హనుమకొండలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన మహానుభావుడని, సమాన హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్‌ను ఒక వర్గానికి పరిమితం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మహిళా బిల్లుపై పారదర్శకత పాటించడం లేదని, ఎంపీలకు సమాచారం ఇవ్వకుండా ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

మతాలు, కులాల పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలను ఖండిస్తూ "మానవత్వమే మన మతం" అనే భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



అనంతరం ఎస్బీఐ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టాల్‌ను ప్రారంభించారు. ఇ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ mla కడియం శ్రీహరి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# రామగుండం ఎమ్మెల్యే పై బి.ఆర్.ఎస్ ఫిర్యాదు..

- **ఓటు వేసిన ప్రజలను నరకడమా..?**
- **ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నరకడమా..?**
- **ప్రజా పాలనా.. ప్రజల పాలిట శాపమా.. ప్రశ్నించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి.**



**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 15:**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంత పాలనకు ప్రజా కంటక పాలనకు నిదర్శనం రామగుండం నియోజకవర్గంలో ప్రజలను వ్యాపారులను బెదిరిస్తూ అక్రమంగా అర్ధరాత్రి కూల్చివేతలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంథనిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి అండదండలతో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మా పాలనను ఎదిరించిన, మేము చేసే పనులను ప్రశ్నించిన అడ్డంగా నరుకుతామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గూండా లాగ మాట్లాడడం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా కాకుండా చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తించడం నేరమని వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళుతుండగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఫిర్యాదు తీసుకునేందుకు కూడా స్థానిక పోలీసులు భయభ్రాంతులకు గురవడం శోచనీయమని అన్నారు. రామగుండంలో ప్రజా పాలన గాడి తప్పిందని, ఓటేసినందుకు ప్రజలను నరకడమా.. ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నరకడమా..? కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకపక్క రామగుండంలో చీకటి అధికారులను పంపించి ఇల్లు కూలుస్తామని బెదిరిస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్లో ద్వారా ఎమ్మెల్యే మాటకు ఎదురు చెబితే చంపుతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం ఉద్యమాలకు పురిటి గడ్డ అని ప్రశ్నించే తత్వం మొదలైతే రాజ్ ఠాకూర్ తట్టుకోలేడని గతంలో ఏం జరిగిందో ఎమ్మెల్యేకు భజన చేసే కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ప్రజలే కదా అని చిన్న చూపు చూస్తే ప్రజా ఉద్యమాలు నడిపిన గడ్డ గోదావరిఖని అడ్డా అనేది గుర్తుతెరగాలని ప్రజలకు సేవ చేసే ప్రతినిధిగా మాట్లాడాలి తప్ప పదవి ఉంది అని అహంకారంతో గూండా గిరి లా మాట్లాడితే.. ప్రజలు సహించరని అవకాశం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో... బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి, రోడ్డ సంపత్, రాజకుమార్, సురేందర్ సాయిచరణ్ , చిట్టవేణి వేణు, సార్ల ఉదయ్, నరేష్, కొండా సురేష్, పోయిల రవి, అనిల్, యుగంధర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో 'అంబేద్కర్' స్ఫూర్తి!!

- **నివాళి నుంచి నిశ్చయానికి మారిన అభివృద్ధి దిశ"**
- **సంకల్పం.. ఐక్యత.. అభివృద్ధి లక్ష్యంగా నూతన కమిటీ అడుగులు**
- **అంబేద్కర్ ఆశయాలతో కాలనీ అభివృద్ధికి శ్రీకారం**
- **బాబాసాహెబ్ అడుగుజాడల్లో సామాజిక మార్పు**
- **పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. కేవలం నివాళులతో పరిమితం కాకుండా, అంబేద్కర్ ఆశయాలను కాలనీ అభివృద్ధిలో ఎలా ఆచరణలో పెట్టాలనే దిశగా సభ్యులు స్పష్టమైన దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.

అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని, కాలనీలో ప్రతి ఇంటిని మెంబర్షిప్ ద్వారా అనుసంధానిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల సంకల్పం వ్యక్తం చేశారు.

"అంబేద్కర్ ఆశయాలు పుస్తకాలకే పరిమితం కాకుండా మన కాలనీ అభివృద్ధిలో ప్రతిబింబించాలి" అని ఆయన పేర్కొన్నారు.

కుల, మతాలకు అతీతంగా ప్రతి ఇంటిని అసోసియేషన్‌లో భాగస్వామ్యం చేస్తూ, కాలనీలోని సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకోవాలని నూతన కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కాలనీలో ఐక్యతకు నూతన దిశగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

స్కూప్స్ ఐస్‌క్రీమ్ పార్లర్ సమీపంలో ప్రధాన రహదారిపై అనధికారికంగా వాహనాలు నిలిపివేయడం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలపై కమిటీ కఠిన నిర్ణయం తీసుకుంది. కార్ సర్వీసింగ్ సెంటర్లు, డెలివరీ వాహనాలను వెంటనే తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

జనరల్ సెక్రటరీ రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ పాత్ర అపారమని తెలిపారు. న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. డాక్టర్ రవికుమార్ నాగండ్ల, రాచర్ల శ్రీనివాస్ నేతృత్వంలో సభ్యులందరూ కలిసికట్టుగా కాలనీ అభివృద్ధి కోసం సంస్కరణల దిశగా అడుగులు వేస్తున్నారు. పద్మావతి కాలనీని సురక్షితమైన, క్రమశిక్షణ గల, ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు నడిపెల్లి మురళీధర్ రావు, గౌరవాధ్యక్షులు పిట్ట లక్ష్మీ నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసా సత్యనారాయణ, కోశాధికారి పెరటి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు పెరటి ప్రభాకర్ రెడ్డి, అలిశెట్టి రమేష్, చిదురాల రాజిరెడ్డి, దాసరి రఘు, ఎల్టుర్తి రాజయ్య, మిట్టపల్లి శంకర్, వెంకట్రాజం, అంబటి సతీష్ కుమార్, స్పోక్స్ పర్సన్ పారుపల్లి రాజలింగం, బొల్ల రమేష్, బండి భాస్కర్, సుధాకర్, జాగిరి శ్రీకాంత్, కిరణ్, మహేందర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన కాలనీ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచింది. అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలనే సంకల్పం కాలనీవాసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# పీడిత ప్రజల విముక్తి ప్రదాత

- **డా.. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

తేదీ 14.04.2026 రోజున BCSCST JAC & ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లా కేంద్రంలో డా.. BR అంబేద్కర్ గారి 135 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం బిసి ఎస్సి ఎస్టి ప్రజల కు అధికారంలో సంపదలో రాజకీయంలో తమవంతు వాటా, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా ఎస్సీల వాటా ఎస్టీల వాటా వచ్చేంతవరకు ఈ JAC 90% ప్రజలను ఏకం చేస్తూ డాక్టర్ విశారదన్ మహరాజ్ గారి ఆధ్వర్యంలో 90 శాతం పేద ప్రజలకు విముక్తి కలిగే అంతవరకు పోరాటం చేస్తూనే ఉంటుందని ఈ జేఏసీ నాయకులు మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యంతో ముందుకు సాగి, బీసీ ఎస్సీ ఎస్టీల తెలంగాణ ను సాధించుకుందాం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్యాల మనోహర్, ఇల్లందుల చిరంజీవి, గొర్రెపాటి తరుణ్, జెరిపోతుల కరుణాకర్, నెగరకంటి రాజశేఖర్, BC SC STసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.



# రఘునాథపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**జనగామ ఏప్రిల్ 14(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాన్ని రగిలించిన మహనీయుడిగా అంబేద్కర్ సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎక్స్ MPP వై. కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముషీపట్ల విజయ్, రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్, ఉప సర్పంచ్ ద్యావరా యాకయ్య,ఆరూరి కుమార్, బాలబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా నూనెముంతల యాకస్వామి, బండి కుమార్,ముప్పిడి,సాంబ,యూత్ అధ్యక్షుడుదుబ్బాకహరీష్‌గౌడ్‌హాజరయ్యారు.




# సిద్దాపూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

- **సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు**

**కొత్తూరు 14 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి**

కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆహోర్నిశలు కృషిచేసిన మహనీయులు పీడిత ప్రజల కోసం పోరాడిన మహనీయులు సబండ వర్గాల ప్రజలకు హక్కులు వచ్చిన సమ సమాజ స్వప్నికుడు. భారత రాజ్యాంగం నిర్మించిన మహానుభావుడు అని ఆడాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాసు నాయక్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి, రాశుల జంగయ్య,ఖాజా గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## గోదావరి జలాలు గ్రామానికి తీసుకు రావాలని హామీ కడియం శ్రీహరి

**జనగామ ఏప్రిల్ 14(డిడి 9 వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్లు ప్రారంభించడంతో పాటు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తానని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో కుర్చపల్లి గ్రామానికి రూ.4.10 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశామని చెప్పారు. గ్రామానికి గోదావరి జలాలు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గత పాలనపై విమర్శలు చేస్తూ, శాశ్వత అభివృద్ధి పనుల ద్వారానే ప్రజల్లో గుర్తింపు పొందుతానని అన్నారు. రిజర్వేషన్ల అంశంపై కూడా స్పందిస్తూ, కుల ఆధారిత అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని తెలిపారు.ఇ కార్యక్రమంలో జనగామ గ్రంథలాయ చెర్మన్ మారుజోడు రాంబాబు జనగామ జిల్లా కాంగ్రేస్ ఉపయోగం ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి గ్రామ సర్పంచ్ బైకాని రాజు వార్డు సభ్యులు మరియు అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- **మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ సంకల్పం.**
- **ప్రతిభతో మహిళలు మార్కెటింగ్ లో రాణించాలి.**
- **టాస్క్, వీ హబ్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు..**

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 15:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీ హబ్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంగళవారం రోజున ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈసందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని తెలిపారు. వీ హబ్ మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్, ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని విజయరమణ రావు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ సంకల్పం అన్నారు. నాడు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ పాలనలో అమలు చేసిన పావలా వడ్డీ, జీరో వడ్డీ రాయితీ రూ 3100 కోట్లు ఎగ్గొట్టారని మండిపడ్డారు. తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీరో వడ్డీ రాయితీ మహిళా సంఘాల ఖాతాల్లో బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆర్థిక చేయూతనిచామని, తద్వారా మహిళలు పారిశ్రామిక వేత్తలు ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. టిఫిన్ సెంటర్లు, కుట్టు కేంద్రాలు, పిండివంటల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని మహిళలు తయారు చేసిన వస్తువుల బ్రాండ్లు ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా ప్రోత్సహించిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దేనని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏడాదిన్నర కాలంగా టాస్క్ కేంద్రం ద్వారా అనేక మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు కార్పోరేట్ కు ధీటుగా అందుతున్నాయని, రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయికి జిల్లా ఆసుపత్రి సేవలు నిలిచాయని కొనియాడారు. వచ్చే డిసెంబరు లోగా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి తెస్తామని, అందుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. పెద్దపల్లి నుండి సబ్బితం వరకు రోడ్డు విస్తరణ చేపట్టి నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వి హబ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వీ హాబ్ ప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పారిశ్రామిక ప్రాంతం మణుగూరులో గ్యాస్ కష్టాలు..

- **గ్యాస్ సిలిండర్ ల కోసం కార్మికుల నిరీక్షణ..**
- **గ్యాస్ కౌంటర్ ల వద్ద గంటల తరబడి కుటుంబ సభ్యుల పడిగాపులు..**
- **కనీస సౌకర్యాలు కల్పించని యాజమాన్యం..**

**మణుగూరు.ఏప్రిల్ 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో గ్యాస్ కష్టాలు వర్ణించలేనంతగా ఉన్నాయి. పశ్చిమాసియా దేశాలలో ఏర్పడిన యుద్ధ వాతావరణం కారణంగా దేశంలో,రాష్ట్రంలో ఏర్పడిన గ్యాస్ సంక్షోభం మణుగూరు సింగరేణి ఏరియా పై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. గ్యాస్ సిలిండర్ ల సరఫరా సరిగా లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు.మణుగూరు ఏరియా లోని పి వి కాలనీ సింగరేణి గ్యాస్ గోదాము వద్ద సిలిండర్ ల కొరతతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. గత రెండు, మూడు రోజులుగా గ్యాస్ గోదాము చుట్టూ తిరుగుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. గ్యాస్ ఎప్పుడు వస్తుందో చెప్పకపోవడంతో విసిగిపోయిన వినియోగదారులు మంగళవారం నాడు ఖాళీ సిలిండర్ లతో గోదాము వద్ద బారులు తీరారు.అధికారులు స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. మణుగూరు ఏరియా టిబిజికెఎస్ నాయకుల వినతితో మంగళవారం నాడు ఒక లోడు (340) సిలిండర్ లు వచ్చినప్పటికీ వినియోదారుల రద్దీకి అవి సరిపోలేదు. పి వి కాలనీ కేంద్రం వద్ద మహిళలు ,చిన్నారులు గంటల తరబడి ఎండలోనే క్యూ లో నిలబడాల్సివచ్చింది. కనీస సౌకర్యాలు లేనిచోట గంటల తరబడి వేచి ఉండడం నరకప్రాయంగా మారిందని వినియోగదారులు వాపోతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం..!!

**మణుగూరు.ఏప్రిల్ 14 (డి డి 9వార్త)**

ఆదివాసీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలుకీలక అంశాలపై మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సహచర ఆదివాసీ, గిరిజన శాసన సభ్యులతో కలిసి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఆదివాసి, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని, చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా తాగు, సాగు నీటి అవసరాలను తీర్చాలని, ఆదివాసీ ప్రాంతాలలో రహదారుల నిర్మాణం కోసం అటవీ శాఖల నుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని,అలాగే ఆదివాసీ, గిరిజన రైతులు సాగు చేస్తున్న భూముల్లో బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూనే,

త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మలివిడతగా ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల

కోటా పెంచే విషయాన్ని కూడా పరిశీలించాలని మంత్రి, మరియు సహచర శాసనసభ్యులతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.



## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

- **8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు**
- **అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్య ద్వారా సమాజాన్ని మార్చాలని పిలుపునిచ్చిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి మూకిరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బద్రి దేవేందర్, లింగం నాయక్, గంధం శంకర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్ కుమార్, మహిళా నాయకురాలు మీనుగు మనోహర, అఖిల్ గౌడ్, మిరాల రాజు, దినేష్, డప్పు కుమార్, హిందూ వాహిని నాయకులు మండ సాయి ప్రణీత్, శ్రావణ్ పాల్గొన్నారు.





# వినాయకపురంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కొవ్వాసి రాజు....

**అశ్వరావుపేట:ఏప్రిల్ 14 (డిడి9 వార్త)**

భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ BR అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఈరోజు వినాయకపురం గ్రామంలో జయంతి వేడుకలు కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కొవ్వాసి రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా రాజ్యాంగాన్ని రూపొందించారని రాజకీయ ఆర్థిక రంగాలలో కీలక పాత్ర పోషించ గలుగుతున్నారంటే అంబేద్కర్ వేసిన బాటని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నారం.జగదీశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపు.నరసింహారావు,నరాల. శ్రీను, విన్నకోట. శ్రీను,తమ్మిశెట్టి. శ్రీను, కొవ్వసి.హరిబాబు, జక్కుల. జగదీష్, బల్ల.రాము ,చిన్నం. జయంతరావు, బల్ల. లక్షణ,తుంపాటి. కుటుంబరావు, పళ్ళంటి.వెంకటేష్, లేడా. చిలకరావు, కుందమాల.సత్తిబాబు, బొంతు. శ్రీను,తుంపాటి. రమేష్.... పాల్గొన్నారు..

# అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ కృషి చిరస్మరణీయం

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
- **రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు**
- **చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కమిషనర్**
- **రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపు**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..., అంబేద్కర్ దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఆలోచించి, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడిగా ఆయనను అభివర్ణించారు.

అంబేద్కర్ జీవితం నుంచి స్ఫూర్తి పొంది రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పాలని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# పాలకుర్తిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకుర్తి ఏప్రిల్ 14(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి సమానత్వం సామాజిక న్యాయం రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు అనంతరం డా. గద్దల యకసోమయ్య గారికి దళిత రత్న అవార్డు అందిన సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు ఈ సందర్భంగా డా. యకసోమయ్య గారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు మరింత ప్రేరణని స్థాయని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు



# ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు..

**వాజేడు ఏప్రిల్ 14(డీడీ9 వార్త):**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ గణపురం (మొట్లగూడెం) గ్రామలో మంగళవారం జయంతి కమిటీ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకలకు మురుమూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం సుభద్ర ఉపసర్పంచ్ కుంజ సుజాత ముఖ్య అతిథులుగా హాజరైనారు. వేడుకలలో భాగంగా గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఆవిష్కరించారు అనంతరం సర్పంచ్ సుభద్ర బాబాసాహెబ్ అంబేద్కర్ జై భీమ్ జెండాను ఆవిష్కరించి జై భీమ్ నినాధంతో ప్రజలను ఉత్తేజపరుస్తూ ఉపన్యాసించారు. అనంతరం కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ భారతదేశ దశ దిశమార్చిన గొప్ప నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు భారతదేశంలో ఆర్బీఐ నిర్మాణం, కార్మిక చట్టాల అమలు, మహిళా రిజర్వేషన్లు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలే అని గుర్తు సేసారు. ముఖ్యంగా మహిళలు ఈ రోజుల్లో సమాన రాజకీయ హక్కులు పొందగలుగుతున్నారు అంటే కారణం అయన ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్ అని అన్నారు.ఆ మహనీయుని ఆలోచన విధానాలను ఉనికిపుచ్చుకొని భారతదేశంలోగల బిసి ఎస్సి ఎస్టీ లు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనగం కేశవరావు, జాడి ప్రభాకర్, కుమ్మరి సరబాబు, సాధనపల్లి మోహన్ రావు, గ్రామస్తులు చిచ్చడి రాఘవులు, జనగం కమల, గట్టుపల్లి పాపారావు, తదితరులు పాల్గొన్నారు

# రిజర్వ్ బ్యాంక్ ఆలోచనలకు డా.బి.ఆర్. అంబేద్కర్ పునాది

- **కరెన్సీ నోట్లపై ఆయన చిత్రాన్ని చూడలేకపోవడం విచారకరం**
- **అంబేద్కర్ కేవలం ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదు**
- **దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు**
- **చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
- **చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 14 డిడి 9 వార్త**

అంబేద్కర్ అందరి వాడే కానీ కొందరి వాడు కాదని,ఆయన రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయని చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ కూడలి వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ చేవెళ్ల ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం,కుల సంఘాల సభ్యులు, రాజకీయాలకు అతీతంగా నేతలు పాల్గొని,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ మహత్తును వివరిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రిజర్వ్ బ్యాంక్ ఆలోచనలకు అంబేద్కర్ రే పునాది వేశారని,కానీ కరెన్సీ నోట్లపై ఆయన చిత్రాన్ని చూడలేకపోవడం విచారకరమని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదని,దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని స్పష్టం చేశారు.తన జీవితంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ, సమానత్వం,సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం అపూర్వమని కొనియాడారు.పాఠశాల పుస్తకాల్లో అంబేద్కర్ గురించి తగిన స్థాయిలో ప్రస్తావన లేకపోవడం బాధాకరమని, ఆయన ఆలోచనలను యువతకు చేరవేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.యూనిఫాం సివిల్ కోడ్ అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ సమాన న్యాయం కోసం అది అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,పార్టీలకు అతీతంగా నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి బాటలు తిమ్మంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మంగపేట, ఏప్రిల్14డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో రైతులకు ఊరట కలిగించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. మణికంఠ గ్రామేక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ (IKP) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల ప్రారంభించారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటు ఈ సందర్భంగా శానం నిర్మల మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. దళారులపై అప్రమత్తంగా ఉండాలి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచిస్తూ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించడం ద్వారా సరైన ధర పొందవచ్చని ఆమె తెలిపారు. రైతులకు లాభదాయకంగా కేంద్రం ఈ కొనుగోలు కేంద్రం ద్వారా తిమ్మంపేట పరిసర ప్రాంత రైతులకు మంచి ధరలు లభించడంతో పాటు, మధ్యవర్తుల సమస్యలు తగ్గే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సత్యనారాయణ రెడ్డి, సీసీలు సత్యనారాయణ, నాగమణి, రమేష్, రైతులు ఆక సత్యనారాయణ, శానం నవీన్, మీసా రామారావు, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి ముత్తయ్య, ఆకిరెడ్డి రాంబాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రైతులకు మేలు చేసే ఈ కేంద్రం ప్రారంభంతో తిమ్మంపేట ప్రాంతంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభించనుంది.



# హెల్మెట్ వాడండి.. ప్రాణాలు కాపాడుకోండి

- **వెంకటాపురం సిఐ ముత్యం రమేష్..**

**ఏప్రిల్ 14 డిడి 9 వార్త వెంకటాపురం.**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ సూచించారు. వెంకటాపురం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద గిరిజన సంత సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం చిన్న భిన్నం అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. యువత రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై k. తిరుపతిరావు, శిక్షణ ఎస్ఐలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





# ఆర్జీ-1లో అంబేద్కర్ జయంతి వేడుకలు

- **ర్యాలీ, సంబరాలతో మారుమోగిన సింగరేణి"**
- **జీఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా 135వ జయంతి వేడుకలు**
- **ప్రధాన చౌరస్తా నుంచి జీఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
- **విద్యార్థులకు బహుమతులు – సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

సింగరేణి రామగుండం ఏరియా 1లో డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆర్జీ1 యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించబడుతూ గోదావరిఖనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్జీ1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జీఎం కార్యాలయం వరకు కళాకారులు, డీజేతో కూడిన భారీ ర్యాలీ నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చింది. జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అతిథులు, అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో అంబేద్కర్ ఆశయాలపై పలువురు ఉపన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో అంబేద్కర్ ఆలోచనలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడ్డాయి. సింగరేణి సాంస్కృతిక కళాకారులు, సేవా సభ్యులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ... అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్య సాధించి, భావితరాల భవిష్యత్తు కోసం భారత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను అందరూ ఆచరించి సమానత్వం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.





# ఎన్టీపీసీలో అంబేద్కర్ జయంతి వేడుకలు న్యాయంసమానత్వానికి ఎన్టీపీసీ ప్రతిజ్ఞ

- **ప్రభాత ఫేరీతో ప్రారంభమైన వేడుకలు**
- **అంబేద్కర్ పార్క్‌లో ఘన నివాళులు**
- **సాంస్కృతిక కార్యక్రమాలతో ముగిసిన జయంతి వేడుకలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్టీపీసీ తెలంగాణ యూనిట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం వంటి అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించాయి.

వేడుకలు ఉదయం 6:30 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నుంచి ప్రభాత ఫేరీతో ప్రారంభమయ్యాయి. ఈ ర్యాలీలో ఉద్యోగులు, పాల్గొనేవారు ఉత్సాహంగా పాల్గొని సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం సందేశాలను వ్యాప్తి చేశారు. ఉదయం 9:00 గంటలకు బి.ఆర్ అంబేద్కర్ పార్క్‌లో పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ & టీ) చందన్ కుమార్ సమంతతో పాటు జీఎంలు, హెచ్ఓడీలు అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన సేవలను స్మరించుకున్నారు. సాయంత్రం 7:00 గంటలకు కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ జీవితం, బోధనలు, వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

డాక్టర్ అంబేద్కర్ చూపించిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను మరింత బలపరిచేలా, వ్యక్తిగత, వృత్తి జీవితాల్లో ఆ ఆశయాలను ఆచరించేందుకు ప్రతి ఒక్కరికీ ప్రేరణనిచ్చాయి.

# రాయపర్తిలో ఘనంగా అంబేద్కర్ జయంతి మల్లయ్యకు అభినందనలు తెలిపిన ఝూన్సీ రెడ్డి

**పాలకుర్తి ఏప్రిల్ 14(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి గారు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి



సమానత్వం సామాజిక న్యాయం రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు అనంతరం చిర్ర మల్లయ్యకు చేతుల మీదుగా దళిత రత్న అవార్డును బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా ఝూన్సీ రెడ్డి మల్లయ్యను శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు దళితుల అభివృద్ధి కోసం చిర్ర మల్లయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొంటూ సమాజ సేవలో ఇదే విధంగా ముందుకు సాగుతూ దళితుల హక్కుల సాధనలో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# రామగుండంలో పాలన స్తంభించింది

- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తీవ్ర వివాదం, ప్రజలు ఇబ్బందుల్లో: కోరుకంటి చందర్
- ఎదురు మాట్లాడితే నరికేస్తా" అన్న వ్యాఖ్యలపై విమర్శలు
- అధికారులపై ఒత్తిడితో– పనులు నిలిచిపోయాయని ఆరోపణ
- కూల్చివేతలతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని ఆందోళన
- ప్రజలు, విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

రామగుండం నియోజకవర్గంలో పాలన పూర్తిగా స్తంభించిందని, అధికారులు పనిచేయడానికి జంకుతున్న పరిస్థితి నెలకొన్నదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..., ఇటీవల జరిగిన సభలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. "ఎదురు మాట్లాడితే నరికేస్తా" అన్నట్లుగా మాట్లాడటం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని అన్నారు. ఎమ్మెల్యే బెదిరింపుల కారణంగా మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో వంటి అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఆరోపించారు. గత రెండు నెలలుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనులు నిలిచిపోయాయని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం మూసివేయడంతో కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు అందక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చిన్న వ్యాపారులు అనుమతులతో ఏర్పాటు చేసుకున్న దుకాణాలను ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో కూల్చివేయడం సరైన విధానం కాదని విమర్శించారు. దీనివల్ల వ్యాపారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పాలనపై ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన సమాధానం ఇస్తారని అన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన నాయకుడు ప్రజలకే ఇబ్బందులు కలిగించడం సరికాదని పేర్కొన్నారు.

# పసర జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా కాట్రగడ్డ సతీష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**గోవిందరావుపేట, ఏప్రిల్ 14 (డిడి 9 వార్త)**

పసర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీ సమావేశం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా కాట్రగడ్డ సతీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడిన అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్, 2022లో నిర్వహించిన అపూర్వ సమ్మేళనం అనంతరం పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సంఘం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పాఠశాలలో చదివి నేడు ఉన్నత స్థానాలలో ఉన్న మేధావులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు తమ మూలాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు.భవిష్యత్ కార్యాచరణపై జరిగిన చర్చల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని




నిర్ణయించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థలతో సమానంగా పోటీ పడేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. విద్యార్థుల పునాది బలంగా ఉండేందుకు ప్రాథమిక స్థాయి నుంచే శిక్షణా కార్యక్రమాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే 1982 నుండి ఇప్పటి వరకు చదివిన ప్రతి బ్యాచ్ నుండి ఒక ప్రతినిధిని తీసుకుని సంఘాన్ని మరింత బలపరచాలని ప్రతిపాదించారు. ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతికుమార్,, మాట్లాడుతూ పాఠశాలలో ఇప్పటివరకు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఇందులో ఆట మైదానం అభివృద్ధి, ప్రాథమిక పాఠశాలలో గ్రావెల్ వేయడం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, పదవ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. కోశాధికారి బైరెడ్డి సాంబశివ మాట్లాడుతూ 2025,26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ఖర్చుల వివరాలను సభ్యులకు నివేదిక రూపంలో సమర్పించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం బలోపేతం కావడం అత్యవసరమని, అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా 2026,,28 కాలానికి నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. నూతన కార్యవర్గం: ఉపాధ్యక్షులు: పి. చిట్టిబాబు, యు. కోటి, ఏ. సత్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి: బొబ్బ క్రాంతికుమార్,కోశాధికారి: బైరెడ్డి సాంబశివ,,సహాయక కార్యదర్శులు: కె. శోభారాణి, కర్ర సాంబశివుడు, అబ్దుల్ అజీజ్సం యుక్త కార్యదర్శి: ఏ. సమ్మి రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్: బి. సుదర్శన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు: సుడి శ్రీనివాస్ రెడ్డి, గొల్లల నర్సిరెడ్డి ప్రచార కార్యదర్శి: ఎం. రామరాజ్సం ఘటన కార్యదర్శి: ఏ. రవీందర్ రెడ్డి,,కార్యవర్గ సభ్యులు: వినుకొండ శ్రీనివాస్, రెడ్డి వాసుదేవరెడ్డి, సోలిపురం చంద్రారెడ్డి, లోక రమేష్, నలుకుదురు శంకర్, పడిశాల శ్రీపాల, గొంది రాజేష్, తేజస్విని నాగుళ్ల, కొమరపలం సోమేశ్వరరావు, బొమ్మగాని శ్రీను, యాస వీరారెడ్డి, హున్యా నాయక్, గొల్లియాల సామిరెడ్డి, బుర్ర వేణు, చల్లా పాండురంగ, సిరిపల్లి జీవన్, భిక్షపతి రామావత్, చింతోజు సుమన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె. యాకుబ్ పాషా, ఈ సమావేశం పాఠశాల అభివృద్ధికి నూతన దిశానిర్దేశం ఇచ్చిందని పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు.

# రాయపర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకుర్తి ఏప్రిల్ 14(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఉన్న బి. ఆర్ . అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా SRR ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు

మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి భారత రాజ్యాంగ శిల్పిగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడిగా అంబేద్కర్ గారు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు ఆయన దళితులు పీడితులు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన కృషి అమూల్యం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్



అలాగే రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాటు అంబేద్కర్ వాదులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం సమానత్వం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు



# బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసపు దీపం

- డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు
- అందరివాడు అంబేద్కర్ మానవతవాది అంబేద్కర్

**మంగపేట ఏప్రిల్ 14డీడీ 9 వార్త**

మండలం రాజుపేట గ్రామంలో ఈ రోజు B. R. Ambedkar 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం (రిజి.నం. 1033/77) ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు సిహెచ్ అవిలయ్య, నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షులు తంబ్బి నాయకత్వంలో కార్యక్రమం జరిగింది.

జయంతి సందర్భంగా ఘన నివాళులు ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని భారత రాజ్యాంగ రూపకర్త అయిన అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవతా విలువలతో భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు.

**భద్రాద్రి క్యాలెండర్ ఆవిష్కరణ**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా "భద్రాద్రి క్యాలెండర్"ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు, జిల్లా నాయకులు కర్రీ శ్యాంబాబు హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ ఆలోచనలు - సమాజానికి మార్గదర్శకం

నాయకులు మాట్లాడుతూ... కులవ్యవస్థను తన మేధస్సుతో సవాలు చేసిన ధైర్యవంతుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహద్ సత్యాగ్రహం ద్వారా మానవ హక్కుల కోసం పోరాడిన ఆయన, అణగారిన వర్గాల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నతుడని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కేవలం చట్టపుస్తకం కాకుండా, బడుగు బలహీన వర్గాల విముక్తి పత్రంగా నిలిచిందన్నారు. "చదవండి - సంఘటితమవండి - పోరాడండి" అనే ఆయన సందేశం ఈ రోజుకీ సమాజానికి ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. విద్య, సమానత్వం కోసం జీవితాంతం పోరాటం మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్ తీసుకురావడం, బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడం ద్వారా మానవతా విలువలను ప్రచారం చేయడం వంటి ఎన్నో సేవలను గుర్తుచేశారు. చిన్ననాటి అవమానాలను చైతన్యంగా మార్చి చరిత్ర సృష్టించిన మహనీయుడిగా అంబేద్కర్‌ను వర్ణించారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు, గాదె శ్రీనివాసచారి, మంచాల నాగేంద్రబాబు, కర్రీ శ్రీను, జైభీమ్ రామ్మోహన్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూసల నర్సింహారావు, స్నేహ కుమార్, చెన్నూరి సాంబయ్య, గూడపు ప్రశాంత్, కర్రీ వెంకటేష్, కర్రీ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలోనే శాశ్వత స్థానం సంపాదించిన మహా మేధావి అంబేద్కర్

**బోనకల్,ఏప్రిల్ 14,(డీడీ9 వార్త):**

మండల పరిధిలో గోవిందాపురం ఎల్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,135 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ మందా కరుణ, అంబేద్కర్, చిత్రపటానికి పూలుమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో గొప్ప వ్యక్తి, మహా మేధావన్నారు,భారత రాజ్యాంగ రూపకర్తగా ప్రసిద్ధి చెందిన మహానుభావుడన్నారు ,ఆయన దళితులు,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని అంబేద్కర్ కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, మనుస్మృతి వంటి గ్రంథాలను తిరస్కరించాలని పిలుపునిచ్చారన్నారు. దళితుల హక్కుల కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, వార్డ్ మెంబర్ జట్టెం వీరబాబు, కోసూరి ప్రసాద్, కోసూరి శ్రీను, సైజేశ్వరరావు, సైదా పెద్దోడు తదితరులు పాల్గొన్నారు,




# ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ...

- **వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి.**

**మణుగూరు.ఏప్రిల్ 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం నాడు ట్రాఫిక్ భద్రత పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మణుగూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లు నడిపేవారు బాధ్యతగా సీటు బెల్టు కట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాదని,అతివేగం పనికిరాదని వారికి అవగాహన కల్పించారు. నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.అనంతరం వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి తోపాటు సిఐ నాగబాబు, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, నగేష్ కుమార్,మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, మరియు రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# మాదిగ ఎమ్మెస్ ఎఫ్ స్టూడెంట్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మంగపేట ఏప్రిల్ 14డీడీ 9 వార్త**

మంగపేట మండలం మల్లూరు గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (MSF) మాజీ మండల అధ్యక్షుడు యలమదాసరి మల్లికార్జున్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమదాసరి మల్లికార్జున్ , అంబేద్కర్ జీవిత గాథను స్మరించుకున్నారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మౌ (ప్రస్తుతం డాక్టర్ అంబేద్కర్ నగర్)లో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, విద్యా శక్తితో ఉన్నత స్థానాన్ని సంపాదించారని తెలిపారు. విద్యే విజయానికి మార్గమని విశ్వసించిన అంబేద్కర్, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రముఖ విద్యాసంస్థల నుండి ఉన్నత విద్యను అభ్యసించి, సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడని కొనియాడారు.

భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేందుకు విశేషంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం మనకు కష్టపడి పనిచేయడం, న్యాయం కోసం నిలబడడం, విద్యను సాధనగా తీసుకోవడం వంటి విలువలను నేర్పుతుందని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో యలమదాసరి నరసింహారావు, ఏంపెల్లి శ్రీను, యలమదాసరి నరేష్, గడ్డం చిరంజీవి, యర్రంగారి వీరన్ కుమార్, గడ్డం శీను, భాషబోయిన ఐలయ్య, మేడిశెట్టి నరసింహారావు, తిలక్ దామోదర్, యలమదాసరి సాయి, వంకాయల బాబు, ఎల్పీ నాగేష్, గుద్దేటి జంపయ్య, వల్లేపోగు సిద్ధు, సిలువేరు బద్రి పాల్గొన్నారు.





# రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది – మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- **పెద్దపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా**
- **అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి హామీ**
- **మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు – యువతకు స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు**
- **రాజ్యాంగ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తామన్న మంత్రి**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (డిడి9 వార్త):**

రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రపంచం మెచ్చే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. పెద్దపల్లిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్‌తో కూడిన నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఎంతో ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు. అవసరమైన నిధులు తప్పనిసరిగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మహిళా సంఘాలకు రూ.25 నుంచి 30 కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందించామని మంత్రి వెల్లడించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన రాజ్యాంగాన్ని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణు, డీసీపీ రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై పల్లా ఆగ్రహం

- **చర్యలు లేకపోతే మహిళలతో ఆందోళన హెచ్చరిక**

**జనగామ ఏప్రిల్ 14 (డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ నియోజకవర్గంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చేర్యాలలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

గ్రామాల్లో సిండికేట్ వ్యవస్థ ఆధీనంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, అధిక ధరలకు మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్, పోలీసు శాఖలు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళలతో కలిసి ఆందోళనలు చేపట్టి బెల్ట్ షాపులను మూసివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో




మద్యం వినియోగం పెరగడం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు.

# గ్యాస్ సరఫరా సక్రమంగా లేక అర్ధాకలితో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికులు

**మణుగూరు.ఏప్రిల్ 14 (డి డి 9వార్త)**

దేశ ,రాష్ట్రాలకు ఇంధన వనరు అందించే సింగరేణి కార్మికుల శ్రమ అత్యవసర సేవల కిందకు వస్తున్నప్పటికీ వారి కష్టార్జిత సేవలకు గుర్తింపు ఇవ్వకుండా గ్యాస్ సిలిండర్ ల సరఫరా లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షత చూపుతూ కార్మికులను హరిగోస పెడుతున్నాయని మణుగూరు సింగరేణి ఏరియాకు గ్యాస్ సిలిండర్ ల సరఫరా సక్రమంగా లేక కార్మికులు వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆరోపించారు. అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా సక్రమంగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయని అందుకు తగిన ఉదాహరణ మంగళవారం నాడు మణుగూరు సింగరేణి ఏరియా లో జరిగిన సంఘటన నే అని ఆయన తెలిపారు. వందలకు పైగా కార్మికులు, మహిళలు, చిన్నారులు ఎర్రటి ఎండలో గ్యాస్ సిలిండర్ ల కోసం క్యూ కట్టి గంటల తరబడి ఎదురు చూడటం జరిగిందని తెలిపారు.. రాత్రి షిఫ్ట్ చేసిన కార్మికులు కనీస రెస్ట్ లేకుండా గ్యాస్ కోసం గంటల తరబడి నిలబడితే, మహిళలు చిన్నారులు, వృద్ధులు కూడా అనేక ఇబ్బందులు పడుతూ గ్యాస్ సిలిండర్ ల కోసం ఎదురు చూడటం జరిగిందని సక్రమంగా గ్యాస్ సరఫరా ఉంటే ఇలాంటి దుస్థితి ప్రభావం ఉండదని తెలిపారు.రాత్రి, పగలు



తేడాలేకుండా ప్రాణాలకు తెగించి సంస్థ ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే కార్మికుల శ్రేయస్సు పై యాజమాన్యం కూడా దృష్టి సారించాలని పై స్థాయి అధికారుల పై ఒత్తిడి పెంచి గ్యాస్ సరఫరా సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు. గ్యాస్ కోసం గోడౌన్ దగ్గరకు వచ్చిన వారికి తాగడానికి మంచి నీరు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమైన అంశం అని ఆయన తెలిపారు.కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సేవలు అందించే ప్రదేశాలలో తాగునీరు సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా స్థానిక యాజమాన్యం చొరవ చూపాలని ఆయన తెలియచేశారు. వందల మంది గ్యాస్ కోసం క్యూ లైన్ లో ఉండడం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి తాగునీటి కోసం తపిస్తున్న వారందరికీ మణుగూరు టి బి జి కె ఎస్ ఆధ్వర్యంలో కూల్ వాటర్ క్యాన్ లతో మంచినీటి సరఫరా చేసినట్టు ఆయన తెలిపారు.మణుగూరు ఏరియా కు గ్యాస్ సరఫరా సక్రమంగా కొనసాగించాలని కోరుతూ ఇటీవల కొత్తగూడెం సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ కు ఈ నెల 08 న మణుగూరు టి బి జి కె యస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం,